వాయిస్ టుడే

హైదరాబాద్
శనివారం, 16 మార్చి, 2024



## బిజెపి పార్టీ రాజీనామా చేసి హస్తం గూటికి చేరిన మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా: మహబూబ్ నగర్ భారతీయ జనతా పార్టీ సభ్యత్వానికి మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి రాజీనామా కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి ఇన్నాళ్లు భారతీయ జనతా పార్టీలో తనకు అన్ని విధాల సహకరించిన జాతీయ నాయకత్వానికి నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అంటూ పాలమూరు మాజీ ఎంపీ ఏపీ జితేందర్ రెడ్డి తన రాజీనామా లేఖలో పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం ఆయన జాతీయ పార్టీ అధ్యక్షుడు జేపీ అడ్డాకు తన రాజీనామా లేఖను పంపించారు. రాజీనామా లేఖలో పేర్కొన్న విధంగా.. ప్రధాన మంత్రి చైతన్యవంతమైన నాయకత్వంలో నరేంద్ర మోదీ మన దేశం అన్ని వర్గాల జనాభాలో వేగవంతమైన అభివృద్ధిని చూసింది. అమిత్ షా జీ అనేక ప్రపంచ సవాళ్ల మధ్య మన దేశాన్ని సురక్షితంగా ఉంచారు. మరియు మొత్తం నాయకత్వానికి నా ప్రగాఢ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అంటూ లేఖలో పేర్కొన్నారు. జాతీయ కార్యనిర్వాహక సభ్యునిగా నన్ను నియమించడం ద్వారా నాయకత్వం నాపై నమ్మకం ఉంచింది మరియు నేను అనేక సందర్భాల్లో సేవలు అందించాను. అది 2019 లోక్‌సభ ఎన్నికలైనా, రెండు ఉప ఎన్నికలు అయినా, జిహెచ్ఎంసి ఎన్నికలు అయినా లేదా ఇటీవల ముగిసిన అసెంబ్లీ ఎన్నికలైనా. తెలంగాణ రాష్ట్రంలో బండి సంజయ్ అభివృద్ధి పనులను కొనసాగించారు మరియు బిజెపి మన రాష్ట్రంలోని మూలలకు చేరుకునేలా చేశారని పార్టీని అంచెలంచెలుగా ఎదుగుతూ అభివృద్ధి సందేశాన్ని అందరికీ చేరవేస్తున్నారన్నారు. అయితే, రాష్ట్ర నాయకత్వం మారిన తర్వాత, ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల సాక్షిగా పార్టీ తీవ్రంగా నష్టపోయింది, ఇక్కడ పార్టీ కనీసం 25 సీట్లు గెలవాల్సి ఉంది, కానీ 119 మంది సభ్యుల తెలంగాణ అసెంబ్లీలో మేము కేవలం 8 సీట్లు మాత్రమే సాధించగలిగాము. అసెంబ్లీ. రాబోయే లోక్‌సభ ఎన్నికలలో కూడా, ఇటీవల మా పార్టీలో చేరిన బయటి వ్యక్తులకు మా పార్టీ ప్రాధాన్యత ఇచ్చింది. మరియు మాతో సమానమైన ధర్మాన్ని పంచుకోదు. నేను రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో అనేక సార్లు ఆందోళనలను తెలియజేసాను. అందుకే, తీవ్ర విచారంతో భారతీయ జనతా పార్టీకి రాజీనామా చేస్తున్నాను. ఈ లేఖను పార్టీకి రాజీనామా లేఖగా పరిగణించవచ్చు. మీ మార్గదర్శకత్వంలో పని చేయడం గౌరవంగా ఉంది. నాతో సంబంధం లేకుండా, నేను ఎల్లప్పుడూ తెలంగాణ మరియు భారతదేశ ప్రజలకు నా శక్తి మేరకు సేవ చేస్తాను. ఈ లేఖను హోంమంత్రి అమిత్ షాక్కు కూడా పంపించినట్లు పేర్కొన్నారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీ లోకి స్వాగతించారు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం, మల్లు భట్టి విక్రమార్క ఉత్తంకుమార్ రెడ్డి మధుసూదన్ రెడ్డి, వంశీచందర్ రెడ్డి, మంత్రులు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.



## దాసరి దొడ్డి అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్షం వేడుకలు..

మక్తల్ మార్చ్ 15 వాయిస్ టుడే ప్రతినిధి: మార్చి 9 నుండి 23 తేదీలలో అంగన్వాడి కేంద్రాలలో ICDS పిలుపులో భాగంగా పోషణ పక్షం నిర్వహించాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగానే దాసరి దొడ్డి 1,2 కేంద్రాలలో పోషణ పక్షం నిర్వహిస్తూ, మక్తల్ సెక్టార్ సూపర్వైజర్ మల్లేశ్వరి ముఖ్య వక్తగా హాజరై మాట్లాడుతూ, అంగన్వాడి కేంద్రాలలో సేవలు అందుకుంటున్నా లబ్ధిదారులు, 0 నుండి ఆరు సంవత్సరాల పిల్లల వరకు, గర్భిణీలు, బాలింతలకు సేవలు అందుతున్న సందర్భంలో ఈ నెల 9 నుండి 23 వరకు పోషణ పక్షం నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఆ సందర్భంగా నే దాసరి దొడ్డి అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహిస్తున్న పోషణ పక్షం లో భాగంగా. గర్భిణులు, బాలింతలు, రక్తయినతో బాధపడుతున్న గర్భిణులు, బాలింతలు, పిల్లలు పేదల మహిళల పట్ల అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నది. బాలింతలు, గర్భిణులు అంగన్వాడి కేంద్రాలలో ఇస్తున్నటువంటి హారపదార్థాలను ఒకపూట భోజనం చేస్తూ మీరు అదనపు హారం కూరగాయలు, పాలు, పండ్లు తీసుకోవాలని సూచించారు. అట్లాగే అంగన్వాడి కేంద్రాల పరిధిలో 0 నుండి ఆరు సంవత్సరాల పిల్లలకు అంగన్వాడి సేవలు ఉపయోగించుకోవాలని, అట్లాగే 7 నెలల నుండి మూడు సంవత్సరాల పిల్లలకు పౌష్టికారమైన బాలమృతం, గుడ్లు అందిస్తున్నామనితెలియజేశారు. అంగన్వాడి సెంటర్లో ప్రీస్కూల్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం మధ్యాహ్న భోజన పెడుతున్నామని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు బసవలింగమ్మ, సువర్ణ, చందపూర్ అంగన్వాడి టీచర్ జయమ్మ, గర్భిణులు, బాలింతలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఇంటర్నల్ కార్మికులకు పైస్థాయి ఉద్యోగ మేళా

**సింగరేణి చరిత్రలో తొలిసారిగా ఒకేసారి 986 ఇంటర్నల్ పోస్టుల భర్తీకి పిలుపు**

**విద్యార్హతలున్న బదిలీ వర్కర్లు, జనరల్ మజ్దూర్లకు గొప్ప వరం**

**10 రకాల అధికార, 9 రకాల టెక్నికల్ పోస్టుల భర్తీకి ఆహ్వానం**

**పై స్థాయి ఉద్యోగాల కోసం చూసే యువ కార్మికులకు మహదవకాశం**

**సింగరేణి సంస్థ ఛైర్మన్ ఎండీ ఎన్. బలరామ్**



భద్రాద్రి కొత్తగూడెం, వాయిస్ టుడే మార్చి15: సింగరేణి సంస్థలో కారుణ్య నియామకాల ద్వారా బదిలీ వర్కర్ లుగా, జనరల్ మజ్దూర్లుగా భూగర్భగనుల్లో పని చేస్తున్న విద్యావంతులైన యువ కార్మికులకు ఉన్నత స్థాయి ఉద్యోగాలు పొందటానికి సింగరేణి సంస్థ గొప్ప సువర్ణావకాశాన్ని అందిస్తోంది. వివిధ విభాగాల్లో ఏర్పడిన 986 ఖాళీల భర్తీ కోసం సంస్థలో పనిచేస్తున్న ఇన్ సర్వీస్ ఉద్యోగుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తూ రెండు ఇంటర్నల్ నోటిఫికేషన్లను ఇటీవల జారీ చేసింది. ఈ పోస్టుల్లో 204 అధికార హెూదా పోస్టులు కాగా, 782 టెక్నీషియన్ మరియు కార్మిక స్థాయి పోస్టులు ఉన్నాయి.

కారుణ్య నియామక ద్వారా ఉద్యోగం పొందిన సుమారు 16 వేల మంది యువకులలో అనేక మందికి భూగర్భ గనులలో బదిలీ వర్కర్లుగా, జనరల్ మజ్దూర్లుగా పనిచేయాల్సి వస్తుంది. గనుల్లో ఉత్పత్తికి సంబంధించి ఏ పని ఉంటే ఆ పని చేయడానికి ఈ బదిలీ వర్కర్ లను వినియోగిస్తుంటారు. అయితే కొత్తగా ఉద్యోగాలు పొందిన వారిలో ఎక్కువ మంది డిగ్రీ, పీజీ పూర్తి చేసిన వారు, ఇంజనీరింగ్ లో డిగ్రీ, పీజీ చేసినవారు, పాలిటెక్నిక్ డిప్లమో, ఐటిఐ అర్హతలు గల వారు అధికంగా ఉన్నారు.

వీరంతా తమ అర్హతలకు తగిన ఇంటర్నల్ నోటిఫికేషన్ ఎప్పుడు పడుతుందా అంటూ ఎదురుచూపులు చూస్తున్నారు. ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం వారు సింగరేణిలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న 986 పోస్టులను విద్యా అర్హతలు గల బదిలీ వర్కర్లు ఇన్ సర్వీస్ కార్మికులతో నింపాలని ఆదేశించడం జరిగింది. దీనిపై సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్. బలరామ్ కేవలం 20 రోజు ల వ్యవధిలోనే రెండు ఇంటర్నల్ నోటిఫికేషన్లు జారీ చేసి సింగరేణి చరిత్రలో సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టారు. ఈ రెండు నోటిఫికేషన్లు విద్యార్హతలుగల కార్మికులకు గొప్ప వరంలాంటివి. ఎంతోకాలంగా ఈ మంచి అవకాశం కోసం ఎదురు చూస్తున్నామని, తమకు అర్హత గల ఉద్యోగానికి దరఖాస్తు చేసి పోటీ పరీక్షకు సిద్ధమై ఉద్యోగాలు సాధిస్తామని యువ కార్మికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

కంపెనీ ప్రకటించిన ఇంటర్నల్ ఉద్యోగాలలో అధికారపోస్టులకి ప్రకటించిన వాటిలో జూనియర్ మైనింగ్ ఇంజనీర్ జే ఎమ్ ఈ టీ పోస్టులు 100, జూనియర్ మైనింగ్ ఆఫీసర్ 87 పోస్టులు, జూనియర్ మెకానికల్ పోస్టులు 28 ,జూనియర్ టెక్నికల్ ఆఫీసర్ ఎలక్ట్రికల్ 21 పోస్టులు ,మైనింగ్ గ్రాడ్యుయేట్ 22 పోస్టులు, అండర్ మేనేజర్ 20 పోస్టులు జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ 6 పోస్ట్ లు ఉన్నాయి. అలాగే కార్మికుల కేటగిరి నుండి ఏకంగా 782 పోస్టులు ఉన్నాయి. వీటిలో క్లర్కుల పోస్టులు 360, ఎలక్ట్రీషియన్ ట్రైని 133 పోస్టులు, ఫిట్టర్ ట్రైని 123 పోస్టులు ఇంకా పలు ఉద్యోగాలలో ఖాళీలు ఉన్నాయి. పై పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్ బలరామ్ ఇప్పటికే కార్మికుల్ని కోరారు. ఇచ్చిన రెండు నోటిఫికేషన్లలో తగిన అర్హత గల ఉద్యోగాలకు ఇన్ సర్వీస్ కార్మికులు దరఖాస్తులు పెట్టుకోవడం ప్రారంభించారు.

### 599 ఎక్స్టర్నల్ పోస్టుల్లో కూడా అవకాశం

ఇదిలా ఉండగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశం మేరకు సింగరేణి సంస్థ ఎక్స్టర్నల్ నోటిఫికేషన్ ద్వారా కూడా 599 పోస్టుల భర్తీకి రెండు ప్రకటనలు జారీ చేసింది. వీటిలో మొదటి ప్రకటనలో 272 ఉద్యోగాలు, రెండో ప్రకటనలో 327 ఉద్యోగాలకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరింది. అయితే ఈ ఎక్స్టర్నల్ ఉద్యోగాలు కూడా సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ఇంటర్నల్ అభ్యర్థులు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది. ఈ విధంగా అనేకమంది ఇన్ సర్వీసు అభ్యర్థులు ఎక్స్టర్నల్ పరీక్షల లో కూడా తమ అదృష్టం పరీక్షించుకోవడం కోసం ఉద్యోగానికి దరఖాస్తు చేసి పరీక్షలకు సిద్ధమవుతున్నారు. ఈ విధంగా చూస్తే సింగరేణి సంస్థలో పనిచేసే ఇంటర్నల్ అభ్యర్థులకు 1585 ఉద్యోగాల కోసం పోటీపడి అవకాశం లభించిందని పేర్కొనవచ్చు సాధారణంగా ఇతర కంపెనీలలో ఒకేసారి ఇంత పెద్ద ఎత్తున ఇంటర్నల్ అభ్యర్థులకు మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించడం చాలా అరుదుగా జరుగుతుంటుంది. సింగరేణి చరిత్రలో తొలిసారిగా రాష్ట్ర ప్రభుత్వ వారి ఆదేశం మేరకు పెద్ద ఎత్తున ఖాళీలు గుర్తించి నోటిఫికేషన్లు జారీ చేశామని సంస్థ ఛైర్మన్ ఎండీ ఎన్.బలరామ్ పేర్కొన్నారు. ఉన్నత స్థాయి చదువులు డిగ్రీలు కలిగి ఉన్న ఇన్ సర్వీస్ కార్మికులకు ఇది గొప్ప అవకాశం అని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



## నేటి మహిళలు సాధికారిత, సమానత్వం దిశగా అడుగులు : ముమ్మారెడ్డి ప్రేమ కుమార్

కూకట్ పల్లి : మార్చి 15(వాయిస్ టుడే) అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలలో భాగంగా శుక్రవారం కె పి హెచ్ బి, 3వ ఫేస్, కన్యకాపరమేశ్వరి ఆలయం హాల్లో హెచ్ హెచ్ స్పోర్ట్స్, సేవా సంస్థ సెక్రెటరీ పి. వి.లక్ష్మి ఆధ్వర్యంలో మహిళ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా ఈటెల జమున రాజేందర్, కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ సమాజంలో మహిళలు ఆత్మగౌరవంతో, స్వశక్తితో తమ ఆర్థిక అవసరాలను తామే తీర్చుకోగలిగే నిరంతర జీవనాధార అవకాశాలు తామే స్వయంగా నిర్మించుకోగలిగే ఉన్నత స్థితికి చేరుకుని స్త్రీ శక్తి ఏంటో ప్రపంచానికి తెలియజెప్పుతూనే ఉన్నారు. విద్య, వైద్యం, వ్యాపారాలు, రాజకీయాలు, క్రీడలు, బ్యాంకింగ్, అంతరిక్షం, టెక్నాలజీ వంటి పలు రంగాల్లో మహిళలు రాణిస్తూ మహిళా సాధికారత సాధన దిశగా అడుగులు వేస్తున్నారని అన్నారు. రంగం ఏదైనా ఉన్నత శిఖరాలను చేరుకుని పురుష శక్తికీ తామేమీ తీసిపోమని చాటిచెపుతోందని, స్త్రీ శక్తి తాము ఇంటికే పరిమితం కాదంటూ పురుషులకు ధీటుగా విజయాలు సాధిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యూట్రీ మదర్ చౌరవ పోస్టర్ ని ప్రేమ కుమార్ ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో ఆకుల లలిత,వెంకట నర్సమ్మ, ఎన్.వి.రావు, కె.వెంగల రావు, డా. కిషోర్ కుమార్, ఎం.వి.రావు మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అందరూ బాగుండాలి అందులో మనం ఉండాలి!

**మున్నూరు కాపు సంఘం కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ప్రభుత్వాన్ని కృతజ్ఞతలు...**

**కామారెడ్డి జిల్లా మున్నూరు కాపు సంఘం మాజీ జనరల్ సెక్రెటరీ ముదాం శంకర్ పటేల్**



కామారెడ్డి బ్యూరో మార్చ్ 15 వాయిస్ టుడే: అందరూ బాగుండాలి, అందులో మనము ఉండాలి అనే సిద్ధాంతంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుంది అన్న భావన తెలంగాణ రాష్ట్రంలో ని ప్రజలు భావిస్తున్నారు. కుల సంఘాలకు కార్పొరేషన్లను మంత్రి మండలి ఆమోదించి కార్పొరేషన్ ఏర్పాటు చేసింది, దీంతో రాష్ట్రంలో సంఘాలలో ఉత్తేజం, ఉత్సాహం నెలకొంది, పది సంవత్సరాల లో ఉద్యమాలు మంత్రులకు వినతి పత్రాలు, కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరినప్పటికీ టిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే 16 కార్పొరేషన్లు ఏర్పాటు చేసి ఆత్మ న్యూనత భావాన్ని తొలగించింది, కార్పొరేషన్ల ద్వారా కుల సంఘాలకు ధైర్యాన్ని నింపింది, మీకు మేమున్నాం అంటూ మంత్రి మండలి కార్పొరేషన్లు ఆమోదించింది. దీంతో, రేవంత్ రెడ్డితో పాటు రాష్ట్ర ప్రభుత్వానికి పాలాభిషేకం కృతజ్ఞతలు, తెలుపుతున్నారు రాష్ట్రంలోనే అత్యధిక జనాభా కలిగిన మున్నూరు కాపులను మరింత ముందుకు తీసుకెళ్లాలెల కృషి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు కామారెడ్డి జిల్లా మున్నూరు కాపు సంఘం మాజీ జనరల్ సెక్రెటరీ ముదం శంకర్ పటేల్ కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. మున్నూరు కాపు కార్పొరేషన్ తో పాటు మరో 15 కార్పొరేషన్లకు కృషిచేసిన ఎస్సీ ఎస్టీ మైనార్టీ బీసీ ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మంత్రి మండలి ఆమోదించిన కార్పొరేషన్లు.. ౧1.ముదిరాజ్ కార్పొరేషన్, 2.యాదవ కర్మ కార్పొరేషన్,3.మున్నూరు కాపు కార్పొరేషన్,4.పద్మశాలి కార్పొరేషన్ 5.పేరిక (పురగిరి క్షత్రియ ) కార్పొరేషన్ ,6. లింగాయత్ కార్పొరేషన్7. మేర కార్పొరేషన్,8. గంగపుత్ర కార్పొరేషన్ఆర్థికంగా వెనుకబడిన తరగతులు,9. ఈబీసీ ల కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డు10. ఆర్య వైశ్య కార్పొరేషన్,11. రెడ్డి కార్పొరేషన్,12. మాదిగ ,మాదిగ ఉప కులాల కార్పొరేషన్,13. మాల ,మాల ఉప కులాల కార్పొరేషన్

### మూడు ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు...

14.ఆదివాసీ కార్పొరేషన్ (కొమురం భీం), 15.సంత్ సేవాలాల్ లంబాడీ కార్పొరేషన్, 16.ఏకలవ్య కార్పొరేషన్. కార్పొరేషన్ లఏర్పాటుతో కుల సంఘాలు బలోపేతం అవుతాయని, నిరుపేదలకు న్యాయం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. నాయకులు పలు పార్టీలలో ఉన్నప్పటికీ కుల సంఘాలకు సహకరించి అభివృద్ధి చెందేల తోడ్పడాల్సిన అవసరం నాయకుడిపై ఎంతైనా ఉందని పార్టీ వారి వ్యక్తిగత విషమైనప్పటికీ కులాన్ని మర్చిపోవద్దని, మంచి చేసిన వారిని అసలు మరువకూడదని కోరారు.

## లక్కోర గ్రామంలో అభివృద్ధిలో భాగంగా గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గ్రామంలో డ్రైనేజి నిర్మాణ పనులను ప్రారంభం





నిజామబాద్ జిల్లా : వేల్పూర్ మండల్ (వాయిస్ టుడే) : వేల్పూర్ మండలం లక్కోర గ్రామంలో అభివృద్ధిలో భాగంగా గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గ్రామంలో డ్రైనేజి నిర్మాణ పనులను ప్రారంభించడం జరిగింది. ఇట్టి అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించునటువంటి బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ కి అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డికి లక్కోర గ్రామ కాంగ్రెస్ పార్టీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డం నర్సారెడ్డి యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అడవల ఆత్మరం గ్రామ శాఖ అధ్యక్షులు చాదల శ్రీనివాస్, యువ నాయకులు ముత్యాల ప్రవీణ్, నవీన్ గౌడ్, మండల నాయకులు నరేందర్, రమణ, రాజేందర్, దామోదర్ గౌడ్ చరణ్, కుకునూర్ రవి, భూమారెడ్డి, లక్కోర గ్రామ కార్యదర్శి దేవేందర్, డిప్యూటీ ఇంజనీర్ మహేందర్ రెడ్డి, AE బట్టాచార్య, లక్కోర గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లక్కోర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నూతన గ్రామ పంచాయతీ కార్యాలయంను ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం మల్లారం గ్రామంలో నూతన గ్రామ పంచాయితీ భవన నిర్మాణానికి (20.లక్షలు)మంజూరి అయినటువంటి నూతన గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమనికి విచ్చేసిన పాయం కి గ్రామస్తులు హారతి ఇచ్చి ఘన స్వాగతం పలికారు అనంతరం నూతన గ్రామ పంచాయితీ కార్యాలయాన్ని ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేసిన పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు లి లిపాయం వెంకటేశ్వర్లు ,ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు అయినందుకు తెలంగాణ ముఖ్యమంత్రికి పాలాభిషేకం



గత10 సంవత్సరాల కింద మొదలు మొదలుపెట్టిన ఈ ఉద్యమం లిఎట్టకేలకు సాధించుకున్నాము, లిమున్నూరు కాపు కార్పొరేషన్ సాధనకు కృషి చేసిన వారందరికీ అభినందనలు తెలుపుతూ మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసినందున సీ.ఎం. రేవంత్ రెడ్డికి పాత బస్టాండ్ చౌరస్తా లొ పాలాభిషేకం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లొ భీంపురం రఘు, రవి, దామోదర్, సురేష్, గీతన్న, జి. రాజు డ్యామ్ అంగటి ఆంజనేయులు, జాంపల్లి వెంకటన్న, నాగరాజు, వెంకటేష్ చింతరేవుల తిరుపతయ్య మార్లబీడు రాము, నర్సిములు ఉప్పాల తిమ్మారెడ్డి, పట్టణములొ కొత్త రాము, కొత్త శేఖర్, కొత్త భాస్కర్, దొడ్ల శ్రీను, ఎస్. అఖిల్, రవి తో పాటు మున్నూరు సోదరులు పెద్ద ఎత్తున పాలభిషేకం కార్యక్రమం విజయవంతం చేయడం జరిగింది.